# ఉపాయంతో నాటకం

## బి.వి.యస్. నాగవర్ధని

ఆరోజు పేపరులో "ఇల్లు అమ్మబడును" ప్రకటన చూసాడు రాఘవరావు వివరాలు నోట్ చేసుకుని, ఆదివారం వెళ్ళి యిల్లుచూసి—యజమానితో మాట్లాడి వచ్చాడు ఆరుగదుల యిల్లు మూడువందల గజాల స్థలం ఇరుగు—పొరుగు బాగుంది పెద్ద ఉద్యోగస్తులే అందరూ బస్‌డిపో వుండటం వల్ల, నగరంలో అన్ని చోట్లకూ బస్సు సౌకర్యం వుంది

పదేళ్ళక్రితం రాఘవరావు, ఏడువేలు పెట్టి స్థలం కొన్నాడు దాని విలువ ప్రస్తుతం లక్ష దాకా వుంది ఇంటి నిర్మాణం ఈ రోజుల్లో యిల్లు కట్టడం అంటే మాటలుకాదు అందుకని కట్టిన ఇల్లే కొనాలనుకొన్నాడు అందుకు స్థలం అమ్మితే లక్ష ఆఫీసులో యింటికోసం డెబ్భై వేలదాకా అప్పు దొరుకుతుంది ప్రావిడెంటు ఫండు, బాంకు, స్నేహితుల దగ్గర దాదాపు ఏభై వేలు దాకా ముడుతుంది

తను చూసిన యింటి ఖరీదు రెండు లక్షలు

ఈ పద్ధతే బాగుందనిపించింది రాఘవరావుకు

'మీరు యిల్లు ఎందుకు అమ్ముతున్నట్లు?' మాట వరసకు అడిగాడు

"నాకు పెళ్ళికెదిగిన కూతుళ్ళిద్దరున్నారు కట్నాలు ఎలా పలుకుతున్నాయో చూస్తున్నారుగా! మా అబ్బాయి యింజనీరింగ్ కోర్సు సీటుకోసం నలభై వేలు డొనేషను కట్టాలి నాకింక రెండేళ్ళు సర్వీసుంది రిటైరయ్యాక మావూరు వెళ్ళి స్థిరపడాలనుకొంటున్నాను" చెప్పాడు యింటి యజమాని

రాఘవరావు అడ్వాన్సుగా యిరవై వేలు యిచ్చాడు అగ్రిమెంటు రాసుకొన్నారు తన స్థలం అమ్మకానికి పేపరు ప్రకటన యిచ్చాడు

నెలరోజుల్లో రాఘవరావు స్థలం అమ్మటం, తను యింటి యజమాని అవడం జరిగిపోయింది కొత్తయింటికి సున్నం వేయించాడు అప్పటికే ఆ యింటిలో ఒకతను అద్దెకుంటున్నాడు తనని ఖాళీ చేయించి ఇమ్మని రాఘవరావు అడగలేదు ఎటూ తను ఒక భాగం అద్దెకివ్వాలి కనుక అంగీకరించాడు పాతయింటి యజమాని యిల్లు అప్పగించాడు పదిహేనురోజుల తరువాత రాఘవరావుకో విషయం తెలిసింది—తన యింట్లో అద్దెకుంటున్న వెంకట్రావు పేచీకోరువాడని అతనితో గెలవలేకే యిల్లు అమ్ముకున్నాడని కాని అద్దె విషయంలో చాలా నిక్కచ్చిమనిషని అయితే తనూ గమనించకపోలేదు, వెంకట్రావు రాత్రిళ్ళు తాగి భార్యను కొట్టటం అరవటం

ప్రస్తుతం రాఘవరావుకు మనశ్శాంతి లోపించింది ఇంటి యజమానిగా నాలుగైదు సార్లు చెప్పి చూసాడు వెంకట్రావు వినకపోగా, ఎదిరించాడు "నా యిష్టం నువ్వెవడివి చెప్పేందుకు?" అన్నాడు

రాఘవరావు ఇంజనీరు ఓ మామూలు ఉద్యోగిచేత అలా అనిపించుకోవటం బాధగానే వుంది మపునం ఒక్కొక్కసారి అనేక విధాలుగా మంచి చేస్తుందని అతని విశ్వాసం

అయితే వెంకట్రావుని ఏ విధంగా ఖాళీ చేయించాలి? ఓ సమస్య అయింది రాఘవరావుకు రాజారావు గుర్తుకొచ్చాడు

*　　　*　　　*

రాజారావు మద్రాసు డెపుటేషను మీద బదిలీ అయి వెళ్ళినప్పుడు, రాఘవరావు ఆ యింట్లో అద్దెకు దిగాడు మూడుగదుల యిల్లు, మూడేళ్ళ కాలపరిమితి, నాలుగు వందల అద్దె ఒప్పందం నెల తరువాత అతను ఓ కారు కొన్నాడు భార్య ఉద్యోగం చేస్తోంది పిల్లలు ఎక్కడో దూరంగా వున్న పెద్ద స్కూల్లో చదువుకుంటున్నారు— రెండు బస్సులు మారివెళ్ళాలి తన ఆఫీసు కూడా చాలాదూరం డబ్బు ఖర్చు, కాలయాపన, రాఘవరావుచేత కారు కొనిపించింది

కాని రాఘవరావుకు ఓ కొత్త సమస్య వచ్చిపడింది కారు లోపల పెట్టేందుకు లోపల గారేజి సౌకర్యంలేదు పోనీ, లోపల పెట్టాలన్నా కారు లోపలికి ప్రవేశించలేదు, దారి చాలా చిన్నది కావటం వల్ల ప్రహరీగోడ కారు ప్రవేశించినంతమేర పగుల కొట్టిస్తే ఆలోచన బాగానే వుంది ఆచరణవల్లే ఎన్నో ఇబ్బందులు అనేక షరతులమీద యజమాని తనకీ యిల్లు యిచ్చాడు ఎలాగ?

నిజానికి ఆ కాలనీ ఒకప్పుడు పల్లపు ప్రాంతం వర్షంనీళ్ళు వారం పదిరోజులైనా ఎక్కడికీ పోయేవికావు పక్క కాలనీవాళ్ళు అక్కడ మట్టిని తవ్వి తమ యిళ్ళల్లో పోసుకోవటంవల్ల, వానాకాలంలో అది చెరువుగా కనిపించేది ఆ తరువాత యీ కాలనీ వెలిసింది

పదిహేనురోజులపాటు భారీ వర్షాలు కురవటంవల్ల, ఆ కాలనీ యీసారి చెరువు కాలేదు సముద్రం అయింది ఫలితంగా రాఘవరావు వుంటున్న ప్రహరీగోడ పడిపోయింది ఈ విధంగా కారు లోపల పెట్టేందుకు అవకాశం ఏర్పడింది అయితే యింటి యజమాని రాజారావుకు, కొందరు అభిమానులు రాఘవరావే గోడ పడగొట్టించాడని తెలిపారు

రాజారావు కోపం హిమాలయాల కెగిసింది పెరట్లో నాటించిన చెట్లు, మొక్కల విషయం కూడా తెలిసేసరికి మరింతగా బాధపడిపోయాడు ఆ ఖాళీ స్థలంలో రెండు గదులువేసి, అద్దెకివ్వాలనుకున్న ఆలోచనని రాఘవరావు పాడు చేసాడు ఇంటి యజమాని పక్కన లేకపోతే అద్దెవాళ్ళ స్వేచ్ఛ స్వాతంత్ర్యాలకు అడ్డు వుండదు ఎవరిచ్చారీ అధికారం తనకు?—అంటూ నిద్ర పాడు చేసుకోసాగాడు ఈ డెపుటేషను వల్ల రెండు వందలు లాభం అదే అక్కడే వుంటూ, యినస్పెక్షనులో వుండటం వల్ల నాలుగు వందల మిగుల్చుకోవచ్చు, సొంత యింటిలో వుంటూ — కొత్త ఆలోచన చోటు చేసుకుంది ఈ ఆలోచన వెంటనే కాగితంమీద పెట్టేసాడు ఈ విషయాన్ని రాఘవరావుకు తెలిపాడు — రెండు నెలల్లో యిల్లు ఖాళీ చేయవలసిందని ఆరోగ్య కారణాలవల్ల డెపుటేషను రద్దు చేయించుకోవలసి వచ్చిందని అప్పటికి రాఘవరావు ఆ యింటిలోకొచ్చి పదిహేను నెలలయింది ఇంత హఠాత్తుగా ఈ నగరంలో యిల్లు దొరుకుతుందా? సరిగ్గా మూడునెలల తరువాత రాజారావు తిరిగివచ్చేసాడు — ఫామిలీ, సామానులతో — లారీమీద అప్పుడు రాఘవరావు, తండ్రిని ఉస్మానియా ఆసుపత్రికి తీసుకువెళ్ళే ప్రయత్నంలో వున్నాడు

"మీకు వారంరోజులు వ్యవధి ఇస్తున్నాను ముందరగదిలో నా సామానులు పెట్టుకుంటాను మేము మా చెల్లెలుగారింట్లో వుంటాము మీకు యిదివరకే ఖాళీ చేయమని ఉత్తరం రాస్తే ఇంకా, యిల్లు దొరకలేదనడం బాగోలేదు" అంటూ సామానులు లోపల సర్దేసాడు రాజారావు

రెండు గంటలకు రాఘవరావు ఆసుపత్రి నుండి తిరిగొచ్చాడు

''ఇంత హఠాత్తుగా ఖాళీ చేయమంటే ఎలాగ ?'' అడిగాడు రాఘవరావు తాను రాసిన ఉత్తరం గురించి గుర్తు చేసాడు రాజారావు

''మీరు మూడేళ్ళవరకూ యిల్లు ఖాళీ చేయనవసరం లేదని చెప్పారుకదా !''

''నిజమే అది అప్పటి పరిస్థితి ''

ఇద్దరి మధ్యా ఘర్షణ పెరుగుతోంది చేతులు కలుపుకొనే పరిస్థితి రాబోతుందని గుర్తించారు కొందరు కాని రాఘవరావు అందుకు వెనుకంజ వేస్తున్నాడు

అప్పుడు, రాజారావు పక్కింటి యజమాని కల్పించుకున్నాడు

''మా అవుట్ హౌస్ ఖాళీగానే వుంది రాఘవరావుగారు ఖాళి చేసేవరకు అందులో వుండచ్చు మీకు సరిపోతుంది '' చెప్పాడు రాజారావుతో

''ఆ విషయం ఆయనకు చెప్పు'' అన్నాడు రాజారావు

''నేను శాఖాహారులకే యిస్తాను'' పక్కింటి యజమాని చెప్పాడు

''ఇంతకీ మీరు అవుట్ హౌసులోకి వెడుతున్నట్టే కదా !'' రాఘవరావు నుద్దేసించి అడిగాడు రాజారావు

''మీరు మర్యాదగా గదిలో పెట్టిన సామానులు తీయకపోతే, అవి రోడ్డుమీద వుంటాయి '' రాఘవరావు హెచ్చరించాడు

''అనవసరంగా గొడవ దేనికి ఆయన చెప్పేదాన్లో న్యాయం వుంది పదండి మనింటికెడదాం !'' అంటూ రాజారావుని లేవదీసాడు

రాజారావు పక్కింటి అవుట్ హౌసులోకి సామానులు మార్చి, అందులో వుండేందుకు నిశ్చయించుకున్నాడు

రెండు నెలల తరువాత రాఘవరావు యిల్లు ఖాళీ చేసేసాడు

వారం రోజుల తరువాత అవుట్ హౌసు యజమాని రాజారావుని అడిగాడు

''మీరు ఎప్పుడు మీ యింట్లోకి మారుతున్నారు ?'' అని

కాని రాఘవరావు ఖాళీచేసిన రెండు రోజులకే మరొకరికి అద్దె కిచ్చేసిన విషయం ఎలాచెప్పాలాని ఆలోచిస్తున్నాడు రాజారావు ఈ విషయం పక్కింటి యజమానికి తెలియకపోలేదు రాజారావు ఏం చెప్తాడో అని తెలుసుకొనేందుకు మాత్రమే యీ ప్రశ్న

''మీకు ఆరు నెలలు గడువు యిస్తున్నాను ఈలోగా ఖాళీ చేయకపోతే బాగుండదు మీరిలా చేయడం ఏం బాగోలేదు '' అన్నాడు పక్కింటి యజమాని హెచ్చరిస్తున్న ధోరణిలో

వాళ్లిద్దరూ సహోద్యోగులే కాని రాజారావు గురించి తెలిసినవాడు కాబట్టి అలా మాట్లాడేడు తను యింకా అవుట్ హౌసులోనే కొనసాగుతున్నాడు తన కిచ్చిన గడువు తీరేందుకు యింక రెండు నెలలు మాత్రమే వుంది అక్కడేవుంటూ కాలక్షేపం చేసి రోజులు గడపాలని రాజారావు భావిస్తున్నాడు తన యింటికి ఎక్కువ అద్దె అవుట్ హౌసుకు వంద అద్దె డెపుటేషను నష్టాన్ని కొంతవరకూ భర్తీ చేసేందుకు వీలవుతోంది ఇనస్పెక్షను వల్ల మరోనాలుగు వందలు లాభం కొత్త యింటికి చేసిన అప్పులు తీర్చేందుకు అవకాశం వుంటోంది—ఈ అవుట్ హౌసు నివాసం

* * *

రాఘవరావు రాజారావు దగ్గరకెళ్ళాడు ఇద్దరి మధ్యా కాసేపు కబుర్లు

''నేను ఎక్క కాలనీలోనే యిల్లు కొన్నాను నేను క్వార్టర్సుకు వెళ్లి ఆ వాటాని అద్దె కివ్వాలనుకుంటున్నాను మీరు అవుట్ హౌసులోనే వుంటున్నారు కదా, మిమ్మల్ని నా యింటికి ఆహ్వానిస్తున్నాను అద్దె విషయంలో నేనేమీ చెప్పను ప్రస్తుతం వుంటున్నాయన యిస్తున్న అద్దె యిమ్మనీ అడగను మీరు యివ్వాలనుకున్నది యిస్తే చాలు ఏమంటారు ?'' రాఘవరావు చెప్పాడు

ఆ మాటలకు రాజారావు ఎంతో సంతోషించాడు ఇటువంటి మంచి మనిషిని తన యింట్లోనుంచి వెళ్ళగొట్టినందుకు మనసులోనే తిట్టుకున్నాడు అదంతా మరిచిపోయి తిరిగి తనకే యిల్లు యివ్వాలనుకొంటున్నాడు రాఘవరావులోని సహృదయతను అభినందించాడు తను అంగీకారం వెంటనే తెలిపేసాడు అడ్వాన్సు యివ్వబోతుంటే, నిరాకరించాడు రాఘవరావు ఈ యిల్లు ద్వారా ఎక్కువ వసతులు, తక్కువ అద్దె, రెండు రోజుల తరువాత రాజారావు, రాఘవరావు యింటిలో చేరిపోయాడు

* * *

రెండు నెలలు గడిచాయి ప్రస్తుతం రాజారావు, వెంకట్రావు సఖ్యతగా వుండలేకపోతున్నారు రోజూ ఏదో విషయంలో తగాదా






పడుతున్నారు గేటు, బావి, కుళాయి, మొక్కలు, డాబా, బాత్‌రూము విషయాల్లో ఇద్దరూ యిద్దరే! ఎవరికి వారు తమ గొప్పని చాటుకొనేవారే! ఘర్షణ— తగవు— కొట్లాట—చికాకు సరేసరి రివాజుగా అయ్యాయి ఈ మధ్య చేతులు కలుసుకునే పరిస్థితి ఏర్పడింది వాగ్యుద్ధం పతాక స్థాయికి చేరింది

''ఇన్నాళ్ళూ యింటి యజమానితో పోట్లాడేను ఇప్పుడు రాజారావుతో సుఖాన్నున్న ప్రాణం దుఃఖానికి వెళ్ళింది ఇల్లు అమ్ముకుని, ఆ యజమాని బాగానే వున్నాడు ఈ

## ఉపాయంతో నాటకం

రాఘవరావు భలేవాడినే తగిలించాడు'' అనుకోని రోజు లేదు వెంకట్రావుకు

''పీడ పీడ ఎలా వదిలించుకోవాలి? రాజీ ప్రసక్తి లేనేలేదు, యజమానినీ యిందులో దింపాలి'' అనుకున్నారు రాజారావు, వెంకట్రావు

వేరు వేరుగా యిద్దరూ రాఘవరావుని కలిసారు

''ఏదో విధంగా మీరే సర్దుబాటు చేసుకోండి అనవసరంగా గొడవ పడకండి నేను కల్పించుకునే విషయం కాదు గదా!'' అన్నాడు రాఘవరావు

ఆ సమాధానం వారికి తృప్తికరంగా లేదు తప్పించుకునే ఉద్దేశంతో చెప్పినట్లుగా భావించారు

కొట్టక్కర్లేదు తిట్టక్కర్లేదు ఏదో చేస్తే ఏదో జరిగినట్లు, కొత్త విధంగా సమస్య రూపు దిద్దుకుంది

ఆ యింటికి వెంకట్రావు వాటాకు కుళాయి దిగువ భాగాన వుంది రాజారావుకు రెండడుగులు పైన వుంది మొదటి కుళాయి విప్పితే ప్రెషరు తగ్గటంతో రెండోవైపు నీళ్ళు సరిగారావు ఈ విధంగా రాజారావుకు యిబ్బంది కలుగజేయాలన్న ఉద్దేశంతో, వెంకట్రావు తరచు కుళాయి తెరిచే వుంచేవాడు

అయితే రాజారావు తెలివితక్కువ వాడేం కాదు నేల దిగువ భాగంలో వేరే కుళాయి పెట్టించాడు దాంతో వెంకట్రావుకు అసలు నీళ్ళు వచ్చేవి కావు ఎవరికీ తెలివితేటలు తక్కువగా లేవు!

రాజారావు వాటాకు బాత్‌రూము, లావెట్రీ వెంకట్రావు వాటా వైవున్నాయి దాన్లో లైటు కనెక్షను వెంకట్రావు వాటా నుంచే యివ్వబడింది తరచు లైటు తీయకపోవటం బాత్‌రూములోని కుళాయి కట్టకపోవటం చేసేవాడు రాజారావు వెంకట్రావుకు యిబ్బంది మాట దేవుడెరుగు కరెంటు ఖర్చు పెరుగుతోంది ఈ విషయంలో మళ్ళీ తగాదా

ఈ తగాదాలు, కోట్లాటలు గాలివానగా తయారవసాగాయి ఇద్దరు బలప్రయోగానికి తలపడ్డారు రోడ్డెక్కారు బూతు పంచాంగం విప్పారు గొంతులు ఆకాశ స్థాయికి పెరిగాయి జుట్టు పుచ్చుకున్నారు నీ లెక్కెంత అంటే నీ లెక్కెంత అనుకున్నారు రోడ్డుమీద వెళ్ళే వారికి వినోదంగా వుంది కాని ఎవరూ విడదీసే ప్రయత్నం చేయలేదు పోలీసు కంప్లయింటు యిస్తే? కాని ప్రయోజనం ఏమిటి? ఎవరికీ ఆ యిల్లు వదులుకోవాలనిలేదు అద్దె తక్కువ సౌకర్యాలు ఎక్కువ ఒకరిని మించినవారొకరు

మరొకసారి యిద్దరూ యజమానిని కలిసారు వేరువేరుగా రాఘవరావు దీర్ఘంగా ఆలోచించాడు తనకూ కూడా యిరకాటంగానే వుంది తను ఎలా న్యాయం చేయగలడు? అసలు న్యాయమూర్తిగా వ్యవహరించగలడా? ఒకరికి న్యాయం మరొకరికి అన్యాయంగా తోచవచ్చు ఇద్దరూ హేమాహేమీలే!

''మిమ్మల్ని ఖాళీ చేయించేందుకు నోటీసు యిస్తాను మీరు ఖాళీ చేయకండి తరువాత కోర్టునుంచి సమన్లు వస్తాయి కోర్టుకు హాజరు కాకండి కొన్నాళ్ళు కోర్టు వాయిదాలు వేస్తుంది మీరు హాజరవటంవలన కాలయాపన జరుగుతుంది తప్ప లాభం ఉండదు చివరికి కోర్టు 'ఎక్స్‌పార్టె డెసిషను' యిస్తుంది తరువాత కోర్టు అమీనా పోలీసుల సాయంతో సామానులు బయటపారేస్తాడు ఎక్కడో

# ధర్మపథం

-బులుసు వేంకటరమణయ్య



## కవి-పండితుడు

కవిత్వం సహజంగా ఉండాలేకాని, గురువు వద్ద నేర్చుకుంటే వచ్చేదికాదు అది అప్రయత్నంగా రావాలి అలాటి కవిత్వమే సమాజాన్ని ఆకర్షిస్తుంది పాండిత్యం గురువు వద్ద విద్య నేర్చుకుంటే అలవడేది ఈ విషయాన్ని భామహుడే తన కావ్యలక్షణ గ్రంథమైన కావ్యాలంకారంలో "మందబుద్ధి కూడా గురువుల ఉపదేశం వల్ల శాస్త్ర పాండిత్యం సంపాదించవచ్చునుగాని, ఎంతో ప్రతిభాశాలి అయితేగాని చక్కని కవిత్వం వ్రాయడం సాధ్యంకాదు అట్టి సహజ కవి కూడా ఎప్పుడోకాని చక్కని కవిత్వం వ్రాయలేడు" అని తెలియజేశాడు అయినా, కవికి శాస్త్రజ్ఞానమూ, పండితునికి కవితాశక్తీ కొంత అవసరమే! కాని అవి అంత ముఖ్యమైనవికావు శాస్త్రజ్ఞానం లేకుండా చక్కని కవిత్వం చెప్పేకవులూ, కవిత్వ సంపర్కంలేని మహాపండితులూ లేకపోలేదు

కవులకంటే పండితులే గొప్పవారని అనుకొనేవారూ, పండితుల కంటే కవులే గొప్పవారని అనుకొనేవారూ ఉన్నారు కాని, అలా అనుకోవడం పొరపాటు గౌరవం పొందడంలో కవి పండితులు ఇరువురూ సమానులే! కవుల నభిమానించేవారు, వారే గొప్పవారని అనుకోవచ్చును పండితులను గౌరవించేవారు పండితులే అధికులని భావించవచ్చును ధారాధీశ్వరుడగు భోజరాజు కవులకి అక్షర లక్షలిచ్చేవాడని ప్రసిద్ధి అభినవ భోజుడు ఆనందగజపతి ప్రభువు పండిత పక్షపాతి, అయినా, వీరికి పండితులపైని, కవులపైని నిరసనభావం లేదు అయితే, కవుల పాండిత్య పరీక్షా పండితుల కవిత్వ పరీక్ష మాత్రం సముచితమైనవికావు

చంద్రగిరి పాలకుడు వెంకటపతిరాయల ఆస్థానంలో అప్పయదీక్షితులనే మహా విద్వాంసుడూ, మహాకవి ఒక పిళ్ల ఉండేవారట! ఆయన ఒకరోజు వారితోకూడా దేవాలయానికి వచ్చి, తాను ప్రదక్షిణంచేసి వచ్చేసరికి దేవునిపై ఒక పద్యం చెప్పాలని ఇద్దరితోనూ చెప్పాడట! ఆయన ప్రదక్షిణంచేసి వచ్చేసరికి కవియైన పిళ్ల కమ్మని శ్లోకం చెప్పాడట! దీక్షితపండితుడు పద్యం చెప్పలేదు రాజు, ఆయనవైపు ప్రశ్నపూర్వకంగా చూడగా, ఆయన "పిళ్లః కవి, రహం విద్వాన్" (పిళ్లగారు కవి, నేను పండితుడను) అని సమాధానమిచ్చాడట! రాయలు తన తప్పు గ్రహించి క్షమాపణ వేడుకొన్నాడట! ★

# ఉపాయంతో నాటకం

కొన్నాళ్ళు మీరు వుండవలసి వస్తుంది ఒకనెల యింటిని ఖాళీగా వుంచుతాను నాకు అద్దెనష్టం కోర్టు ఖర్చులు చికాకులు ఫరవాలేదు, మీకోసం చేస్తున్నానన్న తృప్తి మిగులుతుంది కదా! అయితే మీకు అమీనా వచ్చే రోజు ముందుగా తెలుపుతాను మీ సామానులు మీరే జాగ్రత్త పరచుకోవచ్చు మరి కొన్నాళ్ళు మీరీ బాధలు అనుభవించక తప్పదు ఆ తరువాత యిల్లు మళ్ళీ మీకే యిస్తాను మీరు మాత్రం అవతల వ్యక్తితోగాని, వేరెవరికీ చెప్పద్దు రహస్యంగా జరగాలీ వ్యవహారం లేదంటారా, మీ యిష్టం వచ్చినట్లు చేసుకోండి" చెప్పాడు రాఘవరావు సలహాను — హెచ్చరికను ధ్వనిస్తూ

…రికీ సలహా, పథకం బాగానే వుందని పించింది ఇటువంటివి ఎప్పుడూ వినకపోవటం …ల్ల, అవతలవాడి పీడ కానీ ఖర్చు లేకుండా తొలగిపోతుందనుకోవటంవల్ల రాఘవరావుకు సహకరించాలనుకున్నారు కాలం కదులుతోంది రాఘవరావు నోటీసులు యివ్వటం, వారు లెక్కచేయకపోవటం, సమన్లు రావటం, కోర్టుకు హాజరు కాకపోవటం జరిగింది నాలుగు నెలలు యిలా జరిగిన ఓ రోజు కోర్టు ఎక్స్‌పార్టె డెసిషను యిచ్చింది

ఓ శుభముహూర్తాన కోర్టు అమీనా, పోలీసులను తీసుకువచ్చేసాడు, రాఘవరావు దగ్గరకు సరిగ్గా పావుగంట ముందర వెంకట్రావుకు, రాజారావుకు తెలియపరచాడు అప్పటికే వారి జాగ్రత్తల్లో వుండటంవల్ల అంతగా పట్టించుకోలేదు ఎవరూ

సామానులు యింకా సర్దుతూనే వున్నారు అమీనా, పోలీసులు ఆ యింటి కొచ్చేసారు రాఘవరావు బయట కారులో కూర్చున్నాడు రీవిగా పోలీసులు సామానులు బయటకు విసిరేస్తున్నారు నిర్లక్ష్యంగా రైల్లోనుంచి అప్పుడే దింపిన పార్సెళ్ళతో నిండిన ప్లాట్‌ఫారంలావుంది— యింటిముందర రోడ్డు

"ఇల్లు చూసుకోండి అంతా సరిగా వుందోలేదో ఓసారి చూడటం మంచిది" అన్నాడు అమీనా

"ఏం ఫరవాలేదు నాకు వారిమీద పూర్తిగా నమ్మకం వుంది" రాఘవరావు కారులో కూర్చునే చెప్పాడు

రాజారావు, వెంకట్రావు ముఖాలు పాలిపోయాయి వారివైపు యింటి యజమాని జాలిగా చూసాడు అమీనా యింటి ముందు నిలబడి గట్టిగా కోర్టు భాషలో ఏదో చదివాడు

"సారీ సర్ " అన్నాడు రాఘవరావు

"ఫరవాలేదు మీరేం చేస్తారు?" అన్నట్లు చూసారు రాజారావు, వెంకట్రావు వాళ్ళు వెళ్ళిపోగానే, అమీనా యింటికి తాళంవేసి, తాళం చెవి యజమానికి యిచ్చేసి పోలీసులతో వెళ్ళిపోయాడు

జనం ఆశ్చర్యంగా చూస్తుండగానే, కారు ముందుకు కదిలింది

*  *  *

రాఘవరావు నెలరోజులు ఇల్లు ఖాళీగా వుంచాడు

ఆ రోజు రాజారావు, వెంకట్రావు రాఘవరావుని కలిసారు, అనుకొన్న ఒప్పందం ప్రకారం మాజీ అద్దెవాళ్ళు ఒకరికొకరు అర్థం కానట్లు ముఖాలు చూసుకున్నారు ఎవరెందు కొచ్చారో రెండో వ్యక్తికి బోధపడటంలేదు

ఇద్దరికీ కాఫీలు యిచ్చి మర్యాద చేసాడు యింటి యజమాని

"ఏమిటిలా విచ్చేసారు?" ప్రశ్నించాడు రాఘవరావు

"మీకు తెలుసుకదా!" అన్నట్లు మవునం దాల్చారు వాళ్ళు, తాము వచ్చిన కారణం రెండో వ్యక్తికి తెలుస్తుందన్నట్లుగా

రాఘవరావు వారివైపు పరీక్షగా రెండు క్షణాలు చూసి యిలా అన్నాడు,

"మిమ్మల్ని ఖాళీ చేయించింది తిరిగి మీకిచ్చేందుకుకాదు నాకూ డబ్బంటే ఆశవుంది నేనూ ఓ యింటి యజమానినే వారంక్రితమే నా యింటిని వెయ్యిరూపాయలకు అద్దెకిచ్చేసాను మీలాంటి వారితో మంచితనంగా, ఉపాయంతో నాటకం ఆడితేనే రక్తికడుతుంది మర్యాద, గౌరవంగా వినేవాళ్ళు కాదు మీరిక వెళ్ళవచ్చు" ★